జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
మంగళవారం 16-12-2025 పేజీలు : 09

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), డిసెంబర్ 15:

పెద్దపల్లి జిల్లాలో మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల యంత్రాంగం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు పూర్తి చేసింది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఫేజ్ 3ఎన్నికల సంసిద్ధతపై సమీక్ష చేపట్టారు. ఈ విడతలో నాలుగు మండలాల్లో ఎన్నికలు జరగనున్నాయి.గ్రామపంచాయతీలు - పోటీ వివరాలుఃఈ దశలో మొత్తం 91 గ్రామపంచాయతీలు నోటిపై చేయగా, వాటిలో 6 గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. మిగిలిన 85 గ్రామపంచాయతీలు పోలింగ్‌కు వెళ్లనున్నాయి. మొత్తం 300 మంది సర్పంచ్ అభ్యర్థులు పోటీలో ఉన్నారు.మండలాల వారీగా చూస్తే ఎలిగేడు, ఓదెల, పెద్దపల్లి, సుల్తానాబాద్ మండలాల్లో ఎన్నికల హడావుడి కొనసాగుతోంది.వార్డుల ఎన్నికల స్థితిమొత్తం 852 వార్డులు ఉండగా, 215 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. మిగిలిన 636 వార్డుల్లో పోలింగ్ జరగనుంది. ఈ వార్డులకు గాను 1797 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఒక్క సుల్తానాబాద్ మండలంలో మాత్రమే ఒక వార్డుకు నామినేషన్ దాఖలు కాకపోవడం గమనార్హం.

- నాలుగు మండలాల్లో 91 గ్రామపంచాయతీలు
- 1.44 లక్షల ఓటర్లు

## మూడో విడుతకు
# సర్వం సిద్ధం



5 లో..

### పట్టించుకోని పునరావాస ప్రాంతం
# లక్ష్మీనగర్ ఆర్ఆర్ కాలనీ

- రెండు దశాబ్దాలుగా నరక జీవితం
- ఏళ్ల తరబడి మౌలిక వసతుల కొరత
- ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాలు
- రాత్రి వేళల్లో చీకట్లో కాలనీ
- పట్టించుకోని సింగరేణి
- నిధుల లేమితో గ్రామపంచాయతీ

2





2

### వీ-హబ్ భవన పెండింగ్
# పనులు వెంటనే పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- రంగంపల్లి లోని వీ-హబ్ నూతన భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

## మూడో విడత స్థానిక సంస్థ ఎన్నికల సందర్భంగా ప్రజలకు సూచనలు చేసిన ఎస్సై గణేష్



**ముస్తాబాద్, డిసెంబర్ 15( ప్రజా జ్యోతి ):** మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికలు 17-12-2025 న ఉదయం 7.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు జరగనున్న సందర్భంగా, ఎన్నికలు శాంతియుతంగా మరియు నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పటిష్టమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయబడినది. ఈ నేపథ్యంలో 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) అమల్లో ఉండటంతో ఐదుగురికి మించి గుంపులుగా గుమికూడరాదని15-12-2025 సా. 5.00 గంటల నుండి పోలింగ్ ముగిసే వరకు సైలెంట్ పీరియడ్ అమల్లో ఉంటుందని. ఈ సమయంలో ప్రచారం, సభలు, ర్యాలీలు, లౌడ్‌స్పీకర్ల వినియోగం పూర్తిగా నిషేధించబడినది. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో ఎలాంటి ప్రచారం లేదా అడ్డంకులు ఉండరాదని అలాగే 200 మీటర్ల పరిధిలో బూత్‌లు నిషేధం కాగా, అనుమతితో ఒక్క బూత్ మాత్రమే ఏర్పాటు చేయాలి.పోలింగ్ స్టేషన్‌లో లేదా 100 మీటర్ల పరిధిలో మొబైల్‌ఫోన్లు మరియు ఎలక్ట్రానిక్ పరికరాలు నిషేధించబడినవి. మద్యం దుకాణాలు 15-12-2025 సా. 5.00 గంటల నుండి 18-12-2025ఉ.10.00గంటల వరకు మూసివేయబడతాయి. పోలింగ్ కేంద్రంలోకి ఓటరు గుర్తింపు కార్డు మాత్రమే అనుమతి కలదు,ఇతరవస్తువులునిషేధం.పోలింగ్ అనంతరం విజయోత్సవ ర్యాలీలు మరియు ఊరేగింపులు పూర్తిగా నిషేధించబడినవి. ఎన్నికలుశాంతియుతంగామరియున్యాయంగా నిర్వహించేందుకు ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని ముస్తాబాద్ ఎస్సై సిహెచ్ గణేష్ కోరారు.

## లక్ష్మీ నగర్ ఆర్ ఆర్ కాలనీ : పట్టించుకోని పునరావాస ప్రాంతం

- రెండు దశాబ్దాలుగా నరక జీవితం- ఏళ్ల తరబడి మౌలిక వసతుల కొరత
- ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాలు- రాత్రి వేళల్లో చీకట్లో కాలనీ
- పట్టించుకోని సింగరేణి - నిధుల లేమితో గ్రామపంచాయతీ

**రామగిరి, డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి) :** 2005లో సింగరేణి సంస్థ నిర్మించి ఇచ్చిన ఆర్ ఆర్ లక్ష్మీ నగర్ కాలనీ నేటికి అభివృద్ధి అనే పదానికే అపహాస్యంగా మారింది. పునరావాసం పేరుతో నిర్మించిన ఈ కాలనీ, సెంటినరీ కాలనీ పట్టణం నడిబొడ్డున ఉన్నప్పటికీ, కనీస మౌలిక సదుపాయాలు లేక పక్కకు నెట్టివేయబడిన పల్లెగా దర్శనమిస్తోంది.**మౌలిక వసతుల లేమితో రోజువారీ ఇబ్బందులు** :ఎక్కడ చూసినా గుంతలతో నిండిన రోడ్లు, డ్రైనేజీ లేని వీధులు, విరిగిపడిన విద్యుత్ స్తంభాలు, ఎప్పుడెప్పుడు వస్తుందో తెలియని తాగునీటి సరఫరా.. ఇవే కాలనీవాసుల రోజువారీ జీవనానికి సాక్ష్యాలు. చుట్టూ విస్తరించిన సర్కార్ తుమ్మ, ముళ్ల కంపల కారణంగా కాలనీ మొత్తం అడవిని తలపిస్తోంది.**సింగరేణి చేతులెత్తేయడం** :సింగరేణి సంస్థ తన బాధ్యతగా కాలనీని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాల్సి ఉండగా, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, నీటి వసతులు ఏర్పాటు చేయకుండా సంవత్సరాల తరబడి కాలయాపనచేసింది.చివరకు "గ్రామపంచాయతీకి అప్పగించాం" అంటూ చేతులు దులుపుకోవడం ప్రజలను తీవ్రంగా ఆవేదనకు గురిచేస్తోంది.**బాధ్యతల మధ్య నలిగిపోతున్న కాలనీ** :సింగరేణి బాధ్యత నుంచి తప్పించుకోవడం, మరోవైపు గ్రామపంచాయతీ వద్ద నిధుల లేమి ఈ రెండింటి మధ్యలో లక్ష్మీ నగర్ కాలనీ రెంటికి చెడిన రేవడిగా మారింది. అభివృద్ధి చేసే అధికారం ఎవరిది? ఎవరి బాధ్యత? అన్న ప్రశ్నలకు సమాధానం లేక ప్రజలు నలిగిపోతున్నారు.**ఆరోగ్యం, భద్రతపై పెరుగుతున్న ఆందోళన** :డ్రైనేజీ లేక మురుగు నీరు రోడ్లపై నిలిచిపోవడంతో దోమల బెడద విపరీతంగా పెరిగింది. ముళ్ల కంపలు, అడవి మొక్కల మధ్య పాములు సంచరిస్తుండటంతో పిల్లలు, వృద్ధులు



భయంతో బయటకు రావడానికి కూడా జంకుతున్నారు. వర్షాకాలం వస్తే పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. రోడ్లు చెరువుల్లా మారి, అత్యవసర సేవలు కూడా కాలనీలోకి రావడం కష్టసాధ్యంగా మారుతోంది. ఇది పునరావాస కాలనీనా? లేక నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనమా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వాలు మారుతున్నాయి, సింగరేణి అధికారులు బదిలీ అవుతున్నారు%ొ% కానీ లక్ష్మీ నగర్ కాలనీ ప్రజల జీవన ప్రమాణాలు మాత్రం ఎక్కడివే అక్కడే నిలిచిపోయాయి. హామీలు వినిపిస్తున్నాయి గానీ, భూమిపై కనిపించే అభివృద్ధి మాత్రం శూన్యం. అభివృద్ధి మాటలు కాదు రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, తాగునీటి సదుపాయాలు వెంటనే కల్పించాల్సిందేనని వారు డిమాండ్ చేస్తున్నారు. పునరావాసం పేరుతో నాశనం చేసిన జీవితాలకు న్యాయం చేయాల్సిన బాధ్యత సింగరేణి, ప్రభుత్వాలపై ఉందని లక్ష్మీ నగర్ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తోంది.

## నగరంపల్లి సర్పంచ్ ను సత్కరించిన పిఏసిఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్

**మంథని, డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి):** మంథని మండలం నగరంపల్లి గ్రామ పంచాయతీకి నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ శాలువాతో సోమవారం సాయంత్రం ఘనంగా సత్కరించారు. స్థానిక సింగిల్ విండో కార్యాలయంలో సర్పంచ్ నాతరి లత-శ్రీనివాస్, ఉపసర్పంచ్ పొరెడ్డి ప్రసన్న-తిరుపతి రెడ్డి, వార్డు సభ్యులు నౌండ్ల సదానందం, మల్యాల కిరణ్ కుమార్, తోకల శ్రీనివాస్, ఏట శ్రీనివాస్ లను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ఘనంగా సత్కరించి శు భాకా%శీ%క్షలు తెలిపారు. తమ విజయానికి కృషి చేసిన ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టీపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీనుబాబు, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, గ్రామస్తులకు, నాయకులు,



కార్యకర్తలకు, ప్రజాప్రతినిధులకు ఈ సందర్భంగా సర్పంచ్, వార్డు సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శీలం ప్రభాకర్, బూడిద రాజయ్య పాల్గొన్నారు.

## ఆర్య వైశ్యుల స్పందన

**కొనరావుపేట: డిసెంబర్.15(ప్రజా జ్యోతి):**సిరిసిల్ల పట్టణానికి చెందిన



3 సంవత్సరాల ఆర్యవైశ్య చిన్నారి బాలిక చింతల మహేష్ కూతురు వేదశ్రీ బ్రెయిన్ ట్యూమర్ తో కార్పొరేట్ హాస్పిటల్లో చేరగా వైద్య పరీక్షలు మరియు శాస్త్ర చికిత్సల కోసం పెద్ద మొత్తంలో డబ్బులు అవసరం ఉన్నందున తన ఆర్థిక పరిస్థితి బాగోలేక వ్యాపారం నడవక తన వద్ద ఉన్న వరకు పెట్టి డబ్బులు లేనందున ఆర్యవైశ్యుల(గ్రూప్ ద్వారా కోరగా చలించిపోయిన సిరిసిల్ల ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు సిద్దంశెట్టి శ్రీనివాస్ మరియు సిరిసిల్లల ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు కటకం సత్తయ్య తోటి మరియు సిరిసిల్ల మిత్రమండలి గ్రూప్ సభ్యులతో చర్చించి అట్టి గ్రూపులో ఉన్న నిలువ రూపాయలు 45,200 వేదశ్రీ అమ్మాయికి అనంతుల వేణుగోపాల్ ద్వారా ఇవ్వడం జరిగినది ఆదుకో వైశ్యాన్న అంటే ఎవరమైన తోచిన విధంగా ఆదుకుందామని సిద్దంశెట్టి శ్రీనివాస్ తన వంతు ప్రయత్నం చేస్తూ పరిచయమున్న వైశ్య కుటుంబాలతో ఇప్పించడం జరిగినది జై వాసవి జై ఆర్యవైశ్య

## సరస్వతి పాఠశాలలో అలరించిన ఇంగ్లీష్ డే

**రామడుగు,డిసెంబర్15,(ప్రజా జ్యోతి):**రామడుగు మండలం వెలిచాల



సరస్వతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో సోమవారం నిర్వహించిన ఇంగ్లీష్ డే వేడుకలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా పలు స్కిట్స్, ఎగ్జిబిట్స్ విద్యార్థులకు వివరించారు. అనంతరం స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఈ ప్రదర్శనలు దోహద పడతాయని పేర్కొన్నారు. ఇంగ్లీష్ డేతో విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం, కొత్త విషయాలు నేర్చుకోవాలనే కుతూహలం పెరుగుతుందన్నారు. ప్రతిఒక్కరూ తమ నిత్యజీవితంలో ఇంగ్లీష్ మాట్లాడడం అలవాటు చేసుకుంటే ఈజీగా వస్తుందన్నారు. అనంతరం విద్యార్థులు ఇంగ్లీష్ టీచర్స్ ను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో స్కూల్ కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, టీచర్స్ పాల్గొన్నారు.ఏ

## వీ-హబ్ భవన పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-రంగంపల్లి లోని వీ-హబ్ నూతన భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి) డిసెంబర్-15:-** వీ-హబ్ భవన పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలంలోని రంగంపల్లి లో నూతనంగా నిర్మిస్తున్న వీ-హబ్ భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, నూతన వీ-హబ్ లో సిసి కేమెరాలు, ఏసీ లను త్వరగా ఫిక్స్ చేసి 3 రోజుల్లో పెండింగ్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన శిక్షణ, అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించేలా వీ-హబ్ భవనాన్ని నిర్మిస్తున్నామని, దీని ద్వారా జిల్లాలో మహిళలకు చాలా మేలు చేకూరుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ పవన్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు మురికి కాలువల సమస్యను పరిష్కరించాలి

**బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు, కాంటెస్టెడ్ కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్**



**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 15( ప్రజాజ్యోతి):** కరీంనగర్ స్మార్ట్ సిటీ పరిధిలోని మూడో డివిజన్ కిసాన్ నగర్ ప్రాంత అభివృద్ధి కోసం, డివిజన్ పరిధిలోని రోడ్లు ,డ్రైనేజీ ల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం స్థానిక బిజెపి నేత , కంటెస్టెడ్ కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్ నిరసన కార్యక్రమం చేపట్టారు. కిసాన్ నగర్ బీడీ కంపెనీ నుండి మీ సేవ వరకు సోమిడి వేణు మా ప్రాంతాన్ని అభివృద్ధి చేయండి అని పోర్లు దండాలు పెట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమిడి వేణు మాట్లాడుతూ కిసాన్ నగర్ ప్రాంత అభివృద్ధి విషయంలో గత ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపించారు. జిల్లా అధికారులకు, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు అనేకమార్లు ఇక్కడి ప్రాంత అభివృద్ధి కోసం వినతి పత్రాలు సమర్పించిన సమస్యలను పరిష్కరించుదామన్న ఆలోచన చేయలేదన్నారు.డివిజన్‌ప్రాంతప్రజలసమస్యలను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. డివిజన్లో కనీస మౌలిక వసతులైన రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించకపోవడం దారుణం అన్నారు. వర్షాకాలంలో ఇక్కడి ప్రాంతంలోని రోడ్లు, మురికి కాలువల పరిస్థితి దారుణంగా మారి, రోడ్లన్నీ అస్తవ్యస్తంగా తయారవుతున్నాయన్నారు. ఎన్నోమార్లు వినతి పత్రాలు సమర్పించిన ఫలితం లేకపోవడంతోనే , బిజెపి ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలు తీవ్రంగా ఇక్కడి ప్రాంతంలో ఎదుర్కొంటున్న ప్రధాన రోడ్లు, డ్రైనేజీ సమస్యలను ఇప్పటికైనా పరిష్కరించి డివిజన్ ప్రజలకు న్యాయం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో బిజెపి నాయకులు మెంగని రాజయ్య, బండిపల్లి సంజీవ్,గాలి సురేష్, కళ్యాణ్,సుమన్ చాడ ఆనంద్ మేకల సాయి, , కార్యకర్తలు, స్థానిక డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 15( ప్రజాజ్యోతి):** జిల్లాలో మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ర్యాండమైజేషన్ విధానంలో పోలింగ్ స్టేషన్ల వారీగా ఎన్నికల సిబ్బంది కేటాయింపు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈ ప్రక్రియ నిర్వహించారు. అనంతరం ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ తో సమీక్షించారు. గ్రామ పంచాయతీ మూడవ విడత ఎన్నికలు నిర్వహించే మండలాల్లో బ్యాలెట్ బాక్సులు, పోస్టల్ బ్యాలెట్ల తరలింపు, ఎన్నికల సంబంధించిన ఏర్పాట్లపై చర్చించారు.



# కమాన్ పూర్ లో డంపు యార్డు ఏర్పాటు ను విరమించుకోవాలి

**కొత్తపల్లిరూరల్ బిజెపి మండల అధ్యక్షులు కుంట తిరుపతి**



**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 15( ప్రజాజ్యోతి):** కొత్తపల్లి మండలం కమాన్ పూర్ గ్రామంలో డంపు యార్డు ఏర్పాటును తక్షణం విరమించుకోవాలని కొత్తపల్లి రూరల్ బిజెపి మండల అధ్యక్షులు కుంట తిరుపతి డిమాండ్ చేశారు. మంగళవారం రోజున ఆయన కొత్తపల్లి లో మాట్లాడుతూ కమాన్ పూర్ గ్రామంలోని సర్వేనెంబర్ 116 లో గల దాదాపు15 ఎకరాలను ప్రభుత్వ భూమిని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ దంపు యార్డు కోసం కేటాయించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు . ఇక్కడి గ్రామంలో సగం భూమి ఎల్ఎండి బ్యాక్ వాటర్ కింద, మరికొంత భూమి గుట్టల కింద ఉందని, ఆ భూమిని గ్రానైట్ వ్యాపారాలు ఆక్రమించి వ్యాపారం చేసుకుంటున్నారని తెలిపారు. ఈ 116 సర్వే నెంబర్ లో మిగిలిన ప్రభుత్వ భూమిలో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించిందని తెలిపారు . ఆ ఇండ్లకు సమీపాన కరీంనగర్ డంపు యార్డు కోసం స్థలం కేటాయించడం సరికాదన్నారు. స్థానిక గ్రామ ప్రజల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని , ప్రభుత్వం తీసుకున్న దంపు యార్డు ఏర్పాటు ప్రక్రియను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. డంపు యార్డ్ ఏర్పాటు పట్ల స్థానిక ప్రజలంతా తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని ఆయన తెలిపారు. ఇక్కడి ప్రభుత్వ స్థలంను ఐకెపి సెంటర్ కు కేటాయించాలని ఆయనకోరారు.

# భీమా కోరేగావ్ శౌర్య విజయ్ దివస్‌కు హాజరుకావాలి

**రాష్ట్ర సమతా సైనికులకు మార్షల్ దుర్గం నగేష్ పిలుపు**




**ఎల్లిపిసి,,(ప్రజా జ్యోతి) డిసెంబర్ 15:** జనవరి 1, 2026న హైదరాబాదులో నిర్వహించనున్న భీమా కోరేగావ్ శౌర్య విజయ్ దివస్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మార్షల్ దుర్గం నగేష్ సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డా.బి.ఆర్. అంబేద్కర్ బోధించిన ఎడ్యుకేట్-ఎజిటేట్ - ఆర్గనైజ్ నినాదాన్ని కార్యరూపంలో చూపించేలా ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 10.30 గంటలకు డా.బి.ఆర్. అంబేద్కర్ స్ఫూర్తి భవన్ నుంచి లోయర్ ట్యాంక్‌బండ్‌లోని డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు మార్చ్‌పాస్ట్ నిర్వహించి, అనంతరం నివాళు లర్పిస్తామని పేర్కొన్నారు.మధ్యాహ్నం 'నేషనాలిటీ ఇండియన్స్ %- (దీష్మతీఫ్ =ఖంష్ట్రితీఖ చీఱతీఖిఱుఱ%)' అనే అంశంపై జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. సాయంత్రం దేవనాం ప్రియదర్శిని సమ్రాట్ అశోక అవార్డు ప్రదానోత్సవం, ప్రశంసా పత్రాల పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు.ఈ చారిత్రాత్మక సందర్భంలో రాష్ట్రంలోని ప్రతి సమతా సైనికుడు, అంబేద్కర్ వాదులు, బుద్ధిష్టులు, బహుజన నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని మార్షల్ దుర్గం నగేష్ కోరారు. భీమా కోరేగావ్ శౌర్య స్ఫూర్తిని తెలంగాణ అంతటా చాటేలా సమైక్యంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

# కనకదుర్గమ్మ ఆలయంలో నూతన పాలకవర్గ సభ్యుల ప్రత్యేక పూజలు

**ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్న సర్పంచ్ మార్క రాజకుమార్ గౌడ్**

**శాలువాలు కప్పి ఘనంగా సత్కరించిన ఆలయ చైర్మన్ గాజుల మహేందర్ దంపతులు**



**చిగురుమామిడి డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి,):** మొక్కిన మొక్కులు వెంటనే తీర్చే అమ్మవారిగా పేరొందిన మండలంలోని కొండాపూర్ గ్రామ కనకదుర్గమ్మ ఆలయంలో ఆ గ్రామ సర్పంచ్ మార్క రాజ్ కుమార్ గౌడ్,ఉప సర్పంచ్ బింగి రాజేంద్రప్రసాద్,వార్డ్ సభ్యులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన సర్పంచ్, వార్డు సభ్యులకు ఆలయ చైర్మన్ గాజుల మహేందర్ దంపతులు ఘన స్వాగతం.ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గాజుల మహేందర్ శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.మార్క రాజకుమార్ గౌడ్ సర్పంచ్ గా విజయం సాధించాలని మహేందర్ అమ్మవారికి ముడుపు చెల్లించారు. అనంతరం ఆలయ చైర్మన్ మహేందర్ ఆలయఅభివృద్ధి విషయమై సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. రోడ్డు నుండి ఆలయం వరకు సిసి రోడ్డు నిర్మాణం,ఆలయం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి కృషి చేస్తానని సర్పంచ్,వార్డు సభ్యులు తెలిపారు.ఎంతో ఘన చరిత్ర కలిగిన పెరుమల్ల గుట్ట ఆంజనేయస్వామి ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గుడాల ఉమా శ్రీనివాస్,కనగండ్ల సునీల్, శనిగరంరాజయ్య,బింగిమాధవిగణేష్,రెడ్డిఅయిలయ్య,తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లను అభినందించిన రామగుండం ఎమ్మెల్యే



**గోదావరిఖని , డిసెంబర్ 15(ప్రజా జ్యోతి):** రామగుండం నియోజకవర్గంలో రెండో దశలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పాలకుర్తి,అంతర్గాం మండలాలకు చెందిన నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు,ఉప సర్పంచ్‌లు,వార్డు సభ్యులను నియోజకవర్గం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ అభినందించారు.సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారికి శాలువా కప్పి సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూసర్పంచ్‌లుగా గెలుపొందిన గ్రామాల అభివృద్ధి కోసం ఐక్యంగా పనిచేయాలని సూచించారు.గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రజాప్రతినిధులందరూ కలిసి ముందుకుసాగా పిలుపునిచ్చారు.గ్రామాల అభివృద్ధికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని,గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.ప్రజల ఆశలు,ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని కోరారు.

# ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు సహజమే

**ప్రతి అభ్యర్థి ఓడిన గెలిచిన ప్రజల మధ్యలో ఉండి సేవలందించాలి.. మంత్రి శ్రీధర్ బాబు**



**ముత్తారం డిసెంబర్,15 (ప్రజా జ్యోతి):** ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు సహజమని ఎన్నికలలో గెలిచినా ఓడిన ప్రజల మధ్యలో ఉండి సేవలు అందించాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తెలిపారు. సోమవారం రోజున మండలంలోని కాంగ్రెస్ పార్టీ ఆయా గ్రామాల నాయకులు మంత్రి శ్రీధర్ బాబును కలిసి సమస్యలపై మాట్లాడారు. పోతారం గ్రామ కాంగ్రెస్ నాయకులు మంత్రి శ్రీధర్ బాబును హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి గ్రామంలోని పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందిస్తూ గ్రామంలోని సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో ఓటమి చెందిన అభ్యర్థులు కార్యకర్తలు అధైర్య పడాల్సిన అవసరం లేదని గెలుపు ఓటములు సహజమని ప్రజల మధ్యలో ఉంటూ సేవలందించాలని సూచించినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బండ సమ్మయ్య,కాంగ్రెస్ నాయకులు చెల్కల జితేందర్,శ్రావణ్,రమేష్, అనిల్ ,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన ముదిరాజు సర్పంచులకు ఘన సన్మానం

**కోనరావుపేట మండలంలో 5 సర్పంచ్లు, 1 ఉప సర్పంచ్,15 వార్డు సభ్యులు ముదిరాజులే**



**కొనరావుపేట: డిసెంబర్.15(ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్త చాటిన ముదిరాజ్ సర్పంచ్,వార్డు సభ్యులను సన్మానించిన మండల ముదిరాజ్ సంక్షేమ సంఘం కోనరావుపేట మండలంలోని వివిధ గ్రామాల్లో సర్పంచ్,వార్డు మెంబర్ గా విజయం సాధించిన ముదిరాజ్ కుల అభ్యర్థులను మండల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సత్కరించారు. సర్పంచ్ గా ఎన్నికైన వారిలో 1) మస్కూరి కాశీరామ్(కోనరావుపేట)2) అంబటి చైతన్య-శేఖర్(శివంగలపల్లె ) 3)వంకాయల గౌతమి-ప్రశాంత్ (కొండాపూర్) 4 బోయిని దేవరాజు(మల్కాపేట) 5)జిన్నా అనూష- అనిల్ (పల్లిమక్త ), 6) మానుక సత్యం ఉప సర్పంచ్ ( నిమ్మపల్లి ) ,జెట్టి హన్మండ్లు, చీకటి మధు,చింతల పరశురాము గ్రామాల్లో మొత్తం 5 సర్పంచ్లు,1 ఉప సర్పంచ్,15 వార్డు సభ్యులు విజయం సాధించారు. కార్యక్రమంలో ముదిరాజు సంఘం అధ్యక్షుడు కిసరి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతానికి ముదిరాజులు రాజకీయంగా ఒక మెట్టు ఎక్కినట్లే అని .రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబడిన వారిలో ముందున్న సామాజిక వర్గం ముదిరాజ్ అని, కానీ నేడు స్థానిక ఎన్నికల్లో భాగంగా మండలంలోనే భారీగా సర్పంచ్,వార్డు స్థానాలు ముదిరాజ్ నాయకులు కైవసం చేసుకోవడం రాజకీయంగా ఒక మెట్టు ఎక్కడమే అని ఇది చాలా గొప్ప విషయం అని అన్నారు. అలాగే రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో కూడా తమదైన శైలిలో అడుగులు వేసి భారీ స్థానాలు కైవసం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు కొలకని నాగరాజు,ప్రధాన కార్యదర్శి దుండిగల కిషన్,క్యాషియర్ జెట్టి లక్ష్మణ్, మత్స్య పారిశ్రామిక శాఖ జిల్లా ఉపాధ్యక్షులు శేఖర్,గండి నరేష్ (దిశ పత్రిక రిపోర్టర్),అన్నబోయిని సురేష్,వివిధ గ్రామాల ముదిరాజ్ సంఘాల అధ్యక్షులు,మహిళలు,పాల్గొన్నారు.

# ప్రచారంలో ముందుకు దూసుకు వెళ్తున్న పాతూరి వెంకట్ రామ్ రెడ్డి



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి):** రాచర్ల గొల్లపల్లి సర్పంచ్ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థి పాతూరి వెంకట్ రామ్ రెడ్డి (మల్లారెడ్డి) ఉత్సాహంతో ముందుకు వస్తున్నాడు పేద విద్యార్థులకు చదువులో ప్రోత్సాహాలు కల్పిస్తానని వాగ్దానం చేస్తున్నారు అలాగే పేద విద్యార్థులకు ఉన్నత విద్యా కోసము తన వంతు సహాయం చేస్తానని వాగ్దానం చేస్తున్నారు అలాగే త్రిపుర సుందరి ఫంక్షన్ హాల్ లో ప్రతి ఆడపిల్ల పెళ్లికి ఉచితహాలు సౌకర్య కల్పిస్థా నని తెలియచేసారు పేద ఆడకూతురికి ఆర్థిక సహాయం చేస్తానని వాగ్దానం చేశాడు ఎటువంటి లాభాపేక్ష లేకుండా నీతి నిజాయితీతో పరిపాల చేస్తానని చెప్పారు. గృహనిర్మాణతదితర పర్మిషన్లలో మంజూరులో ఏలాంటి ఇబ్బందులు లేకుండా సులభంగా మంజూరు చేపిస్తానని తెలియజేశారు ఇరవై ఏళ్ల కిందట తను ఉపసర్పంచ్ గా ఉన్నప్పుడు చేసిన నిర్ణయంతో వారసంత ఇప్పటికీ దిగ్విజయంగా కొనసాగుతుందని తెలియచేశారు.

# ఓగులాపూర్ ఉపసర్పంచ్ గా శంకరి స్వరూప ఎన్నిక

**వార్డు ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన స్వరూప**



**చిగురుమామిడి డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి):** మండలంలోని ఓగులాపూర్ గ్రామానికి చెందిన శంకరి స్వరూప రాజయ్యను ఉప సర్పంచ్ గా ఎన్నుకున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా 6వ వార్డులో స్వరూప పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. వార్డు సభ్యురాలుగా గెలిచిన స్వరూపను ఉపసర్పంచ్ గా ఎన్నుకున్నారు. తనపై నమ్మకంతో తనను వార్డు సభ్యురాలుగా ఓట్లు గెలిపించిన వార్డు ప్రజలకు,ఉపసర్పంచ్ గా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు వారు ధన్యవాదాలు తెలిపారు. గ్రామ అభివృద్దె లక్ష్యంగా గ్రామ పాలకవర్గంతో కలిసి పని చేస్తామని స్వరూప తెలిపారు. ఉపసర్పంచ్ గా ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉందని, తనకు అవకాశం ఇచ్చిన ప్రజలకు ప్రజాసేవలో నిమగ్నం అవుతానని చెప్పారు. స్వరూప ఎన్నిక పట్ల ఆ వార్డ్ మహిళలు,ప్రజలు,ఓటర్లు అభినందనలు తెలుపుతూ శాలువాలు కప్పి సత్కరించారు. వార్డు అభివృద్ధితో పాటు గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు.

# అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలి

**నూతన సర్పంచులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి హితవు**



**తిమ్మాపూర్ డిసెంబర్ 15( ప్రజాజ్యోతి):** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎన్నికైన సర్పంచులు అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణహితవుపలికారు. మానకొండూర్ నియోజకవర్గవ్యాప్తంగా జరిగిన రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో గెలుపొందిన సర్పంచులు, వార్డు సభ్యులు సోమవారం ఎల్ఎండీ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసేందుకు వచ్చినప్పుడు వారిని శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజల మద్దతుతో గెలుపొందిన సర్పంచులు, వార్డు సభ్యులు ప్రజల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పాటుపడాలన్నారు. ముఖ్యంగా గ్రామంలో పారిశుద్ధ్యం, డ్రైనేజీ వ్యవస్థ, మంచినీరు,విద్యుత్ వంటి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. గ్రామాభివృద్ధితోపాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించినప్పుడు వారి అభిమానాన్ని చూరగొంటారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు రెండు విడతల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో మెజార్టీ పంచాయతీలను కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులే కైవసం చేసుకున్నారని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాలతో లబ్ధిపొందడం వల్లనే ప్రజలు పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు పట్టంగట్టారన్నారు. ఇదే హవా మూడో విడత ఎన్నికల్లోనూ కొనసాగుతోందని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం మెండని, అందుకే పలు గ్రామాల్లో ఇద్దరు,ముగ్గురు కాంగ్రెస్ మద్దతుదారులు పోటీ పడ్డారని, ఈ కారణంగానే ఆయా గ్రామాల్లో గెలుపు చేజారిపోయిందని ఎమ్మెల్యే కవ్వంపల్లి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, ఇల్లంతకుంట, బెజ్జంకి, మానకొండూర్ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, ముక్కిస రత్నాకర్ రెడ్డి, నందగిరి రవీంద్రచారి, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు శ్రీగిరి రంగారావు, ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె అయిలయ్య, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, గోపు మల్లారెడ్డి, కుంట రాజేందర్ రెడ్డి,గంకిడి లక్ష్మారెడ్డి, తుమ్మనపల్లి సంధ్య, బి.రాఘవరెడ్డి, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, బుధారపు శ్రీనివాస్, మామిడి అనిల్ కుమార్, చింతల లక్ష్మారెడ్డి, పోలు రాము,రమేశ్,గట్టు తిరుపతి, మధుకర్ రెడ్డి, గూడెల్లి శ్రీకాంత్,బైర సంతోష్, కంకణాల రాంప్రసాద్ రెడ్డి, మల్లికార్జున్, చిలువేరు శ్రీనివాస్ రెడ్డి కవ్వ పద్మ, చింతల పద్మ, నేరెళ్ల విజయ్ గౌడ్, ఎస్.రమేశ్,నవీన్ రెడ్డి, బుర్ర శ్రీధర్, రెడ్డి, మాడ తిరుపతిరెడ్డి,తాళ్లపల్లిసంపత్‌గౌడ్, హరీష్, మీస సత్యనారాయణ,పాకాల వందన, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, నల్ల శ్రీనివాస్ రెడ్డి, ముస్కుల శ్రీనివాస్ రెడ్డి,ఆర్ తిరుమల్, సాయిరి దేవయ్య, రామిడి తిరుపతి ,శ్రీకాంత్ గౌడ్, వేగోళం శ్రీనివాస్ గౌడ్, అచ్యుత్ గౌడ్, టేకుమల్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబాద్‌లో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన డీఎస్పీ, సీఐ

**ముస్తాబాద్, డిసెంబర్ 15( ప్రజా జ్యోతి ):** సిరిసిల్ల డివిజన్ డీఎస్పీ సీఐ తో కలిసి ముస్తాబాద్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ ఏర్పాట్లు, భద్రతా చర్యలను పరిశీలించి సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, న్యాయంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.



# స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత పోలింగ్‌కు ప్రజల సహకారం అవసరం

**- పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), డిసెంబర్ 15:** రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సోమవారం సందర్శించారు. పెద్దపల్లి రూరల్ పరిధిలోని రాఘవాపూర్, అప్పన్నపేట, పెద్ద కల్వలతో పాటు సుల్తానాబాద్ మండలంలోని ఎలిగేడు, పోత్కపల్లి గ్రామాల పోలింగ్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని కోరారు. పోలింగ్ కేంద్రాల వద్ద గుంపులు గుంపులుగా చేరడం, గొడవలు చేయడం, ఓటర్లను భయపెట్టడం నేరమని హెచ్చరించారు. మద్యం సేవించి పోలింగ్ కేంద్రాలకు రావడం నిషేధమని స్పష్టం చేశారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఖని ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి సన్మానం

**గోదావరిఖని , డిసెంబర్ 15(ప్రజా జ్యోతి):** నూతనంగా ఎన్నికైన గోదావరిఖని ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులను సీనియర్ జర్నలిస్టు,బిజెపి ఎస్ సి మోర్చ జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ ఘనంగా సత్కరించారు. సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో నూతన కార్యవర్గానికి శాలువా కప్పి సన్మానించారు. అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్. కుమార్ మాట్లాడుతూ మీడియా ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని,ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో పాత్రికేయుల పాత్ర కీలకమన్నారు. గోదావరిఖని ప్రాంత అభివృద్ధి,ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రెస్ క్లబ్ మరింత చురుకుగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షకార్యదర్శులు మాధవరావు,గడ్డం శ్యామ్ కుమార్ సీనియర్ సభ్యులుమాదాసురామ్మూర్తి,పందిళ్ళశ్యామ్,కోశాధికారితాడబోయినరాజ్ కుమార్,ఉపాధ్యక్షులుజీవన్‌బాబు,కె.ఎస్.వాసు,తగరపుశంకర్,ఇజ్జగిరి సమ్మయ్య,సంయుక్త కార్యదర్శి మామిడి అశోక్,బిక్షపతి,కార్యవర్గ సభ్యులు దయానంద్ గాంధీ,కోలేటి భాస్కర్,పెనుగొండ సతీష్,బొల్లం మధుబాబు,దబ్బేట శంకర్,సుధీర్ బాబు,కోదాది కుమార్,పి.కిశోర్ యాదవ్,మాటేటిశ్రీనివాస్,వడ్డేపల్లిదినేష్,తిరుపతి,వరుణ్,శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.



# బీ ఆర్ స్ పార్టీ తరపున అండగా ఉంటాం: కేటీఆర్

**వేములవాడ, డిసెంబర్,15: ప్రజాజ్యోతి :** సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో గుండెపోటుతో మరణించి కూడా విజయం సాధించిన వేములవాడ మండలం చింతల్ ఠానా కు చెందిన చర్ల మురళి కుటుంబాన్ని మాజీమంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే ఈరోజు కేటీఆర్ పరామర్శించారు. సోమవారం ఆయన గ్రామానికి చేరుకుని మురళి చిత్రపటానికి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి పార్టీ తరపున అన్ని విధాలా అండగా ఉంటామని, భరోసా ఇస్తున్నామని కేటీఆర్ హామీ ఇచ్చారు. మురళి మరణం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు.కేటీర్ వెంట తెరాస సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి,చింతల్ ఠానా తెరాసనాయకులు పాలుగోన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఎన్నికల నియమావళి కచ్చితంగా అమలు చేయాలి

**ముస్తాబాద్, డిసెంబర్ 15( ప్రజా జ్యోతి ):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్)ను కచ్చితంగా అమలు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఎం.ఆర్.ఓ., పంచాయతీ కార్యదర్శులు, పోలీస్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా జరిగేలా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే ఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.ప్రజలందరూ ఎన్నికల నియమాలను పాటిస్తూ శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సహకరించాలని కోరారు. అక్రమ కార్యకలాపాలు, ప్రలోభాలు, అవాంఛనీయ సంఘటనలు జరిగితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఎన్నికల సమయంలో ఏవైనా సమస్యలు తలెత్తినట్లయితే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఎస్సై సిహెచ్ గణేష్‌సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్




# పెద్దపల్లి-మంచిర్యాల అభివృద్ధికి రూ.4,000 కోట్ల ప్రాజెక్టులు

**సెమీకండక్టర్ ఫెసిలిటీపై కేంద్రానికి ఎంపీ వినతి**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), డిసెంబర్ 15:** పెద్దపల్లి%-%మంచిర్యాల జిల్లాల అభివృద్ధికి సంబంధించిన సుమారు రూ.4,000 కోట్ల విలువైన ప్రాజెక్టుల పురోగతిపై ఎంపీ పార్లమెంట్‌లో కేంద్ర రైల్వే, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను అడిగారు. ఈ ప్రాజెక్టుల ప్రస్తుత స్థితిగతులపై పూర్తి వివరాలతో సమాధానం ఇస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణకు రావాల్సిన సెమీకండక్టర్ ఫెసిలిటీ రాజకీయ కారణాలతో ఆంధ్రప్రదేశ్‌కు తరలించడంపై ఎంపీ తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఈ ప్రాజెక్టు తెలంగాణకు వచ్చి ఉంటే వేలాది యువతకు ఉపాధి అవకాశాలు లభించేవని పేర్కొన్నారు. దీనిపై స్పష్టమైన ప్రపోజల్ సమర్పించాలని కేంద్రం సూచించగా, అన్ని అవకాశాలను పరిశీలిస్తామని మంత్రి తెలిపారు. అనంతరం ఎంపీ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను వ్యక్తిగతంగా కలిసి, పెద్దపల్లి%-%మంచిర్యాల ప్రాంతంలో ఉన్న సమృద్ధమైన నీటి వనరులు, భూమి లభ్యత, నైపుణ్యం కలిగిన యువత ప్రతిభను వివరించారు. రామగుండం ఫర్టిలైజర్ కార్పొరేషన్, సింగరేణి సంస్థల విజయాన్ని ఉదాహరణగా చూపుతూ, ఈ ప్రాంతం పరిశ్రమల స్థాపనకు అత్యంత అనుకూలమని తెలిపారు. సెమీకండక్టర్ ఫెసిలిటీ ఏర్పాటు జరిగితే రాష్ట్ర అభివృద్ధికి, యువత భవిష్యత్తుకు గణనీయమైన లాభం చేకూరుతుందని ఎంపీ ఆశాభావం వ్యక్తం చేశారు.



# మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు సర్వసన్నద్ధం

**నాలుగు మండలాల్లో 91 గ్రామపంచాయతీలు- 1.44 లక్షల ఓటర్లు**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), డిసెంబర్ 15:** పెద్దపల్లి జిల్లాలో మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల యంత్రాంగం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు పూర్తి చేసింది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఫేజ్%-×××% ఎన్నికల సంసిద్ధతపై సమీక్ష చేపట్టారు. ఈ విడతలో నాలుగు మండలాల్లో ఎన్నికలు జరగనున్నాయి.**గ్రామపంచాయతీలు – పోటీ వివరాలు:** ఈ దశలో మొత్తం 91 గ్రామపంచాయతీలు నోటిఫై చేయగా, వాటిలో 6 గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. మిగిలిన 85 గ్రామపంచాయతీలు పోలింగ్‌కు వెళ్లనున్నాయి. మొత్తం 300 మంది సర్పంచ్ అభ్యర్థులు పోటీలో ఉన్నారు.మండలాల వారీగా చూస్తే ఎలిగేడు, ఓదెల, పెద్దపల్లి, సుల్తానాబాద్ మండలాల్లో ఎన్నికల హడావుడి కొనసాగుతోంది.వార్డుల ఎన్నికల స్థితిమొత్తం 852 వార్డులు ఉండగా, 215 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. మిగిలిన 636 వార్డుల్లో పోలింగ్ జరగనుంది. ఈ వార్డులకు గాను 1797 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఒక్క సుల్తానాబాద్ మండలంలో మాత్రమే ఒక వార్డుకు నామినేషన్ దాఖలు కాకపోవడం గమనార్హం.ఓటర్ల సంఖ్యఫేజ్%-×××% పరిధిలో మొత్తం ఓటర్లు 1,44,563 మంది.పురుష, ఓటర్లు: 70,892,మహిళా ఓటర్లు: 73,669,ఇతరులు: 2మహిళా ఓటర్ల సంఖ్య పురుషుల కంటే ఎక్కువగా ఉండడం విశేషం.పోలింగ్ సిబ్బంది ఏర్పాట్లుమొత్తం 91 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు.పోలింగ్ అధికారులుగా (%భూం%) 128 మంది,సహాయ పోలింగ్ అధికారులుగా (%ఞాం%) 166 మంది నియమించారు.ఈ సిబ్బందికి డిసెంబర్ 12న శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.వోటర్ స్లిప్ పంపిణీమొత్తం ఓట్లకు గాను 1,37,335 వోటర్ స్లిప్‌లు ఇప్పటికే పంపిణీ చేయగా, ఇంకా 7,228 స్లిప్‌లు పంపిణీ చేయాల్సి ఉంది.మౌలిక వసతులు %-% కౌంటింగ్ ఏర్పాట్లుపోలింగ్ కేంద్రాల్లో లైటింగ్, తాగునీరు, మరుగుదొడ్లు, ర్యాంపులు, ఫర్నిచర్ వంటి కనీస మౌలిక వసతులు సిద్ధం చేశారు.మండలాల వారీగా పంపిణీ కేంద్రాలను కూడా ఖరారు చేశారు.ఎలిగేడు %-% ఎం.పీ.పీ కార్యాలయంఓదెల %-% తెలంగాణ మోడల్ స్కూల్పెద్దపల్లి %-% ప్రభుత్వ జూనియర్ కళాశాలసుల్తానాబాద్ %-% ప్రభుత్వ జూనియర్ కళాశాలకౌంటింగ్ కోసం ప్రత్యేక హాళ్లను గుర్తించి అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చినట్లు అధికారులుతెలిపారు.

మొత్తంగా మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు .

ఎన్నికల యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరిస్తోందని స్పష్టమవుతోంది.

# కెమిస్ట్ డ్రగ్గిస్ట్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రైకణపేట శ్రీనివాస్ కు పితృ వియోగం

**వేములవాడ డిసెంబర్, 15, ప్రజాజ్యోతి :** వైద్య మందుల వ్యాపారం లో గత 30 సంవత్సరాలనుండి వేములవాడ పట్టణం ప్రజలు కు సేవలు అందిస్తున్న శ్రీనివాస్ తండ్రి ఈరోజు ఉదయం 7గంటలకు స్వర్గస్తులయ్యారు. వారి వయసు 80సంవత్సరాలు వృద్దప్యము తో పరమపాదించారు, శ్రీనివాస్ ను %ఎర్రీు% ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ మరియు కుల సంఘముల అధ్యక్షులు , వివద వ్యాపార ప్రముఖులు పరామర్శించినారు.



# మూడవ విడుత ఎన్నికల నేపథ్యంలో 163 బిఎన్ఎస్ఎస్ అమలు

**- రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), డిసెంబర్ 15:** రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో డిసెంబర్ 17న జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలు (ఫేజ్%-×××%)ను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఎన్నికల సమయంలో శాంతి భద్రతలు కాపాడటం, అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ఉండటమే లక్ష్యంగా ఈ ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఉత్తర్వులు రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్‌లో సుల్తానాబాద్, ఎలిగేడు, పెద్దపల్లి, ఓదెల మండలాల్లోను, మంచిర్యాల జోన్ పరిధిలోని భీమారం, చెన్నూర్, జైపూర్, కోటపల్లి, మందమర్రి మండలాల్లో అమలులో ఉంటాయని తెలిపారు. సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ ప్రకారం ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటం నిషేధమని, సంబంధిత అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. ఈ ఆదేశాలు డిసెంబర్ 15 సాయంత్రం 5 గంటల నుంచి డిసెంబర్ 17న ఎన్నికల కౌంటింగ్ పూర్తయ్యి ఫలితాలు వెల్లడయ్యే వరకు అమలులో ఉంటాయని తెలిపారు. ఉత్తర్వులను ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమీషనర్ హెచ్చరించారు.

# సమ్మక్క-సారలమ్మ జాతర ప్రారంభం: శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ



**వేములవాడ డిసెంబర్, 15: ప్రజాజ్యోతి:** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో సమ్మక్క%-%సారలమ్మ జాతర ప్రారంభం కావడంతో భక్తుల రద్దీ నెలకొంది. భక్తులు ఆలయానికి రాగానే ముందుగా స్వామివారికి కోడె మొక్కులు చెల్లించుకొని, అనంతరం అభిషేకాలు, అన్నపూజ, చండీ హోమం, నిత్య కళ్యాణం, సత్యనారాయణ వ్రతం వంటి వివిధ పూజలు, వ్రతాలు నిర్వహించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి గారు ఏర్పాట్లు స్వయంగా పర్యవేక్షించారు. కోడె క్యూ లైన్లు, ఉచిత దర్శనం, రూ.300 ప్రత్యేక దర్శనం, తాగునీటి సదుపాయాలు, ఆలయ ప్రాంగణంలోని ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే సిబ్బంది భక్తులతో మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా భక్తులకు ముఖ్యమైన సూచనలు చేశారు. కోడె మొక్కులు చెల్లించే సమయంలో కోడెపై కుంకుమ చల్లరాదని, కళ్ళల్లో పడుతుందని హానికరమని తెలిపారు. అలాగే పువ్వులను దారంతో కట్టి కోడె మెడలో వేయడం వల్ల, ఇతర కోడెలు వాటిని తినే సందర్భంలో ఆ దారం పేగుల్లో చుట్టుకుని ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని భక్తులు గమనించాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వారి వెంట ఏ ఈ ఓ శ్రావణ్ కుమార్ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ పరిశీలకులు ఎడ్ల శివ సాయికుమార్ మరియు ఎస్పీఎఫ్ సిబ్బంది ఆలయ ఉద్యోగులు ఉన్నారు.



# అభివృద్ధిని చూసే కాంగ్రెస్ పార్టీలో చేరికలు: చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం




**గంగాధర డిసెంబర్ 15:(ప్రజా జ్యోతి):** గంగాధర మండలం గర్శకుర్తి గ్రామ సర్పంచ్గా నూతనంగా ఎన్నికైన చిందం ఆంజనేయులు, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు సోమవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గంగాధర ప్రజా కార్యాలయంలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లకు కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఎమ్మెల్యే సత్యం ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్న నమ్మకంతోనే కాంగ్రెస్ పార్టీలో చేరికల పర్వం కొనసాగుతోందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గర్శకుర్తి గ్రామ **సర్పంచ్ చిందం ఆంజనేయులు, ఉప సర్పంచ్ దాది లావణ్య హరీష్ ,వార్డు సభ్యులు:**దాది మోహన్,గజ్జెల రేవతి-రవి,చిందం శ్రీనివాస్,వేముల ధనలక్ష్మి,చిప్ప స్రవంతి-సురేశ్,దూస మధు,చిప్ప కమల,కట్ట కావ్య శ్రీ-వేణు,రామిడి శ్రీనివాస్, సోమవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గంగాధర ప్రజా కార్యాలయంలో ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాలన అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుంది. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తోందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందన్నారు. వర్గంలోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తీర్మల్ రావు, చిప్ప చక్రపాణి,శ్రీనివాస్,గుండరాజేశం,దూసరాజు, సుధాకర్,కొలిపాక రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉక్కుమనిషి, సమైక్యతా శిల్పి సర్దార్ వల్లభాయ్ పటేల్

**విక్కుర్తి లక్ష్మీనారాయణ ప్రధానోపాధ్యాయుడు**

**వేములవాడ డిసెంబర్, 15: ప్రజాజ్యోతి:** భారతదేశ ఉక్కుమనిషిగా ప్రసిద్ధి పొందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 75 వ, వర్ధంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ



"సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత దేశ తొలి ఉప ప్రధానమంత్రిగా, హోంమంత్రిగా మరియు భారతదేశ ఉక్కుమనిషిగా ప్రసిద్ధి చెందారని, దేశ చరిత్రలోనే అత్యంత సంక్లిష్ట సమయంలో విభజన పరిస్థితుల్లో పటేల్ కృషి మరువలేనిదని, దేశ సమైక్యత కోసం దృఢంగా నిలబడిన తీరు సాటిలేనిదని, బ్రిటీష్ పాలకుల కుయుక్తులతో ముక్కలు కాకుండా ఉక్కు సంకల్పంతో దేశాన్ని ఏకం చేశారని, స్వాతంత్ర్యానంతరం 562 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయడంలో కీలకపాత్ర పోషించారని, దేశ సమగ్రతకు కృషి చేశారని, రాజ్యాంగ రచనలో ముఖ్యపాత్ర పోషించారని, సమైక్య భారత నిర్మాతగా, ప్రధాన శిల్పిగా చరిత్రలో నిలిచిపోయారని, ఉక్కుమనిషిగా అందరికీ సుపరిచితమైన సర్దార్ వల్లభాయ్ పటేల్ క్లిష్ట పరిస్థితుల్లో గట్టి నిర్ణయాలు తీసుకొని మెరుగైన పాలన అందించడంలో ఆయనకు ఆయనే సాటి అని పేరు తెచ్చుకున్నాడని, స్వాతంత్ర భారత తొలి ఉప ప్రధానిగా ,హోం మంత్రిగా, బర్డోలీ వీరుడు గా సర్దార్ వల్లభాయ్ పటేల్ సుపరిచితుడని, రైతుల పన్నుల పెంపునకు వ్యతిరేకంగా నాయకత్వం వహించి విజయం సాధించారని, గుజరాత్ మహిళలు సర్దార్ అనే బిరుదును ఆయనకు ఇచ్చారని, 1924 లో అహ్మదాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షుడిగా ఎన్నికై పారిశుద్ధ్యం, నీటి సరఫరా మెరుగుదలకు కృషి చేశారని, స్వాతంత్ర్యానంతరం వందలాది సంస్థానాలను శాంతియుతంగా, దృఢ సంకల్పంతో భారతదేశంలో విలీనం చేసి ఆధునిక భారతదేశంలో నిర్మించడంలో ప్రధాన పాత్ర పోషించారని, పటేల్ నాయకత్వం దార్శనికత భారత దేశ ఐక్యతకు జాతీయ గుర్తింపునకు పునాదివేసిందని, 1950 డిసెంబర్ 15 న పటేల్ గుండెపోటుతో మరణించాడని, ఉక్కుమనిషిగా, సమైక్యతా శిల్పిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని" పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్వేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడీ టీచర్ లిక్కిడి మంజుల మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు గారి73వ వర్ధంతి

**వేములవాడ,డిసెంబర్, 15: ప్రజాజ్యోతి:** స్వతంత్ర సమరయోధుడు, గాంధేయవాది, అప్పటి మద్రాస్ ఉమ్మడి రాష్ట్రము నుండి తెలుగు మాట్లాడు వారికోసం తెలుగు రాష్ట్రము కావాలి అని 1952లో 52రోజులు నిరాహార దీక్ష చేసి మరణంచెంద రు దానిపాలితమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము ఏర్పాటుజరిగింది పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా వేములవాడ పట్టణం లోని ఆర్యవైశ్యులు పొట్టి శ్రీరాములు విగ్రహం కుపూలమాలలు వేచి ఘనంగా నివాళులు అర్పుచ్చినారు. ఇట్టి కార్యక్రమం లో పట్టణం ఆర్య వైశ్య సంఘము అధ్యక్షులు సిద్ధం శెట్టి. వేణు, సెక్రటరీ, కటకం శ్రీను కొమ్మ నటరాజ్, బిల్డింగ్ కమిటీ అధ్యక్షులు కట్కూరి శ్రీనివాస్, నగుబోతు రవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు చీకోటి నాగరాజు, దైత కుమార్ ఆర్యవైశ్య నిత్యాన్న సత్రం అధ్యక్షులు తాటికొండ పవన్, పట్టణ మాజీ అధ్యక్షులు రేణికింది అశోక్ వార్డ్ ఆర్యవైశ్య అభ్యుదయ సంఘము ల అధ్యక్షులు మరియు సెక్రటరీ లు రైసమిల్ ఓనర్స్, పట్టణం %తీఎజు% సెక్రటరీ వెంకటేశం పైడి కృష్ణ కిరాణవర్తకం సంఘము పెద్దలు కులం సంఘము నాయకులు పాలుగోన్నారు.



# ఎక్సలెన్స్ అవార్డు రావడం సంతోషకరం

### పాఠశాల చైర్మన్ సంజీవ్ కుమార్




**సుల్తానాబాద్,డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి):** స్కూల్స్ ఎక్సలెన్స్ అవార్డు లభించడం ఎంతో సంతోషకరమైన విషయమని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ అన్నారు. శనివారం హైదరాబాద్ లో ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఎట్ టేక్ స్కూల్ ఎక్సలెన్స్ అవార్డు' కార్యక్రమంలో సుల్తానాబాద్‌లోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలకు ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు దక్కింది. సోమవారం పాఠశాల వేదికగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ లకు పుష్పగుచ్చం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు అందించాలనే లక్ష్యంతో పాఠశాల ముందుకు సాగుతోందని తెలిపారు. ఉపాధ్యాయులఅంకితభావం,ప్రిన్సిపల్‌కృష్ణప్రియనాయకత్వం,విద్యార్థుల కృషి ఫలితంగానే ఈ అవార్డు లభించిందన్నారు.భవిష్యత్తులో మరింత మెరుగైన విద్యా ప్రమాణాలు నెలకొల్పి, జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించే దిశగా కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ అవార్డు పాఠశాల సిబ్బందికి, విద్యార్థులకు మరింత ఉత్సాహాన్ని అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

### నేటి నుంచి 144 సెక్షన్ అమలుతహశీల్దార్ రాజమల్లు

**జమ్మికుంట, డిసెంబర్15 ( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండలంలో సోమవారం సాయంత్రం 5 గంటలతో మూడో విడత ఎన్నికల



ప్రచారానికి అనుమతి పూర్తయిందని ఇల్లందకుంట తహశీల్దార్ రాజమల్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబరు 17న జరిగే సర్పంచ్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు తెలిపారు. ఆ తరువాత గ్రామాల్లో 144 సెక్షన్ ప్రారంభమవుతుందని అన్నారు. ప్రజలు ఎక్కడ గుంపులు గుంపులుగా ఉండకూడదని సూచించారు. 48గంటల పాటు మద్యం షాపులు బంద్ చేయాలని తెలిపారు. ఎవరైనా చట్టవ్యతిరేకమైన పనులు చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సర్పంచ్, వార్డు సభ్యులు ప్రజలు ప్రశాంత వాతావరణం లో ఎన్నికలు జరిగేలా సహకరించాలని కోరారు..

# గంగాధర మండల వార్డ్ సభ్యులు ఫోరం అధ్యక్షుడిగా... మేడి సుమన్ ఎన్నిక

**గంగాధర డిసెంబర్ 15:(ప్రజా జ్యోతి):** డిసెంబర్ 11న జరిగిన మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో



గంగాధర మండలంలోని 33 గ్రామాలలో వార్డ్ సభ్యులు గా గెలిచిన, వార్డ్ సభ్యులు సోమవారం వార్డ్ సభ్యుల ఫోరం ను ఏర్పరచుకున్నారు. ఈ ఫోరంలో మధురనగర్లో 4 వ వార్డ్ లో వార్డ్ సభ్యుడుగా ఎన్నికైన మేడి సుమన్ ను మండల వార్డు సభ్యుల ఫోరం అధ్యక్షుడుగా ఎన్నుకున్నారు. తన నియామకం పట్ల వార్డు సభ్యులు పలువురికి మేడి సుమన్ ధన్యవాదాలు తెలిపారు.

# బొమ్మనపల్లి వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షుల ఎన్నిక

### - అల్లేపు నాగరాజు,గొల్లేన రాజ్ కుమార్ ఏకగ్రీవం-3వ వార్డు సభ్యురాలు తిరుమల ఎన్నికపై హర్షం



**చిగురుమామిడి డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి):** వడ్డెర కులస్తుల సమస్యల పరిష్కారం కోసం, వడ్డెర సంక్షేమ సంఘం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని బొమ్మనపల్లి గ్రామ వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు అల్లెపు నాగరాజు,గొల్లెన రాజకుమార్ లు తెలిపారు.సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో వడ్డెర సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కుల పెద్ద మనుషులుగా అల్లెపు నాగరాజు,గొల్లెన రాజ్ కుమార్ ను ఎన్నుకున్నట్లు చెప్పారు.తమపై నమ్మకంతో తమను కుల పెద్ద మనుషులుగా ఎన్నుకున్న కుల బంధువులకు వారు ధన్యవాదాలు తెలిపారు. సంఘం సభ్యులకు ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా ముందుండి పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు.వడ్డెర సంఘం కాలనీ అభివృద్ధి కోసం పనిచేస్తామన్నారు.గ్రామపంచాయతీ ఎన్నికల్లో వార్డు సభ్యుడిగా ఎన్నికైన ఓర్సు సమ్మయ్యలు సంఘం సభ్యులు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.బొమ్మనపల్లి వడ్డెర సంఘంలో 145సభ్యత్వాలు ఉన్నాయని, దాదాపు 40మంది యువకులు యువజన సంఘం పేరుతో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. ఐక్యమత్యంతో కలిసి ఉంటూ వడ్డెర సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని సమస్యల పరిష్కారానికి నిరంతరం పని చేస్తామని వారు చెప్పారు. ఈకార్యక్రమంలోఅల్లెపుసురేష్, 3వవార్డ్‌మెంబర్‌ఓర్సుతిర సమ్మయ్య,అరీష్,ప్రశాంత్,అరవింద్,రవి,కనుకయ్య,రంజిత్,రాజ్ కుమార్,తిరుపతి,తరుణ్,గణేష్,శ్రీను,అయిలుయ్య,కొమురయ్య,వెంకటయ్య,బాలయ్య,బిక్షపతి,అల్లెపు కొమురయ్య,అల్లేపు సురేష్,కుల సంఘం సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదోడికి జైలు కోట్ల దోపిడీదారులకు ఊర్లో స్వేచ్ఛేనా

### 8.50 కోట్ల ఎఫ్‌సీఐ బియ్యం దోపిడీపై ప్రభుత్వంపై ఊట్ల శ్రీను విమర్శ



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), డిసెంబర్ 15:** పేదవాడు ఆకలి కోసం చిన్న తప్పు చేస్తే జైలుకే పంపించే ప్రభుత్వం, కోట్ల రూపాయల ప్రభుత్వ ఆస్తిని దోచుకున్న ధనవంతులను మాత్రం చట్టానికి అతీతులుగా చూస్తుందా? ఇదేనా ప్రజాస్వామ్యం? ఇదేనా ప్రజా పాలన? అంటూ మంథని డివిజన్ దళిత నాయకుడు ఊట్ల శ్రీను ప్రభుత్వ వ్యవస్థపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఆయన, మంథని మండలం కూచ్రాజుపల్లి గ్రామ శివారులోని శ్రీ వెంకట సాయి ఇండస్ట్రీస్ రైస్ మిల్లుల ద్వారా ఎఫ్‌సీఐకి చెందిన సిఎంఆర్ బియ్యాన్ని ఉద్దేశపూర్వకంగా దోపిడీ చేసిన భారీ అవినీతి వ్యవహారాన్ని అధికారుల ముందు ఉంచారు.శ్రీ వెంకట సాయి ఇండస్ట్రీస్ యజమానులైన చెల్కల అశోక్ కుమార్, బోడ సంపత్ రెడ్డి, చెల్కల స్వర్ణలత, బోడ సరోజనలు కలిసి పేద ప్రజలకు చెందాల్సిన బియ్యాన్ని సుమారు రూ.8 కోట్ల 50 లక్షలు (అక్షరాల ఎనిమిది కోట్ల యాభై లక్షలు) పైచిలుకు అడ్డగోలుగా దోచుకున్నారని ఆరోపించారు. ఇంత భారీ దోపిడీ బయటపడినా ఇప్పటివరకు ఒక్కరిపై కూడా కఠిన చర్యలు తీసుకోకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు."పేదోడు బియ్యం సంచి మోస్తే కేసు%‍ా% కోట్ల బియ్యం మింగితే పదవులు, పలుకుబడి. ఇది చట్టమా? లేక ధనికులకు మాత్రమే వర్తించే ప్రత్యేక న్యాయమా?" అంటూ ఊట్ల శ్రీను అధికారులను ప్రశ్నించారు. ఇప్పటివరకు ఎంత మొత్తం రికవరీ చేశారో ప్రజలకు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ వ్యవహారంపై స్పందించిన జిల్లా కలెక్టర్, దోపిడీ ఆరోపణలపై తక్షణ విచారణ చేపట్టి, సంబంధిత శాఖల ద్వారా చట్టపరమైన, శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఊట్ల శ్రీను తెలిపారు.

# లీగల్ ఎయిడ్ క్లినిక్ ను సీనియర్ సిటిజన్ లు సద్వినియోగం చేసుకోవాలి

### -జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల

### -సీనియర్ సిటిజన్ ల లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ప్రారంభించిన జిల్లా జడ్జి



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), డిసెంబర్-15:-** లీగల్ ఎయిడ్ క్లినిక్ ను సీనియర్ సిటిజన్ లు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు. సోమవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీనియర్ సిటిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల మాట్లాడుతూ, జిల్లా న్యాయ సేవ ప్రాధికార సంస్థ పెద్దపల్లి ఆధ్వర్యంలో తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ప్రతి సోమవారం జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో ప్యానల్ న్యాయవాదులు ఎస్.అశోక్ కుమార్, లీగల్ వాలంటరీ ఎస్.మల్లేష్ అందుబాటులో ఉంటారని, పిల్లలతో సమస్యలు ఎదుర్కొంటున్న వృద్ధ తల్లిదండ్రులు ఇక్కడ తమ ఫిర్యాదులు నమోదు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, ఎఫ్ ఆర్ ఓ స్వర్ణలత, న్యాయ సేవ ప్రాధిక సంస్థ అధికారులు శేఖర్, అశోక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలి

**వేలాదిగా విశాఖ ర్యాలీకి తరలిరావాలి:సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), డిసెంబర్ 15:** సిఐటియు అఖిలభారత 18వ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు పిలుపునిచ్చారు. మహాసభల పురస్కరించుకొని సోమవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయం ఎదుట నిర్వహించిన జెండా పండుగ కార్యక్రమంలో ఆయన సిఐటియు పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ముత్యంరావు మాట్లాడుతూ, పోరాటాల సారధి, ఐక్య ఉద్యమాల వారధి అయిన సిఐటియు జాతీయ 18వ మహాసభలు డిసెంబర్ 31 నుంచి 2026 జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరగనున్నాయని తెలిపారు. శ్రమ దోపిడీ లేని సమసమాజ నిర్మాణం కోసం, కార్మిక వర్గ రాజ్య స్థాపన లక్ష్యంగా నిరంతరం పోరాడుతున్న ఏకైక సంస్థ సిఐటియు అని పేర్కొన్నారు.నేడు కార్మిక వర్గం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని, ఈ సవాళ్లను అధిగమిస్తూ కార్మిక ఐక్యత కోసం సిఐటియు నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చి 29 కార్మిక చట్టాలను రద్దు చేయడంతో కార్మికులను యజమానులకు బానిసలుగా మార్చే విధానాలు అమలు అవుతున్నాయని తీవ్రంగా విమర్శించారు.శ్రమశక్తి నీతి%–%2025 పేరుతో ఆధునిక సమాజాన్ని ఆటవిక సమాజంగా మార్చే దుర్మార్గపు విధానాలు రూపొందిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను పరాధీనంలోకి నెట్టడంతో పాటు, రిజర్వేషన్లను ప్రశ్నార్థకం చేస్తూ, పేద ప్రజలకు అందుతున్న సబ్సిడీలు, సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు.ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో జరుగుతున్న సిఐటియు జాతీయ మహాసభలను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి కార్మికుడిపై ఉందని పేర్కొంటూ, జనవరి 4న విశాఖపట్నంలో జరిగే భారీ ర్యాలీ, బహిరంగ సభకు పెద్దపల్లి జిల్లా నుంచి వేలాదిమంది తరలిరావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి జి. జ్యోతి, నాయకులు సావనపల్లి వెంకటస్వామి, మహంకాళి సురేష్, కుక్క అన్వేష్, రాజేందర్, బండి శంకర్, రవి, సలిగంటి పద్మ, గుండేటి లక్ష్మి, ప్రమీల, తార, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పరిక్రమ యాత్రకు బృందంకు మంథనిలో స్వాగతం



**మంథని, డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి):** లోక కళ్యాణర్థం చేపట్టిన గోదావరి పరిక్రమ యాత్ర కు మంథనిలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. శ్రీ రాజేంద్ర దాస్ మహారాజ్ బృందావన్ మాలూక్ పీఠాధిపతి గారి ఆధ్వర్యంలో 500 మంది పీఠాధిపతులతో నాసిక్ నుంచి బయలుదేరి ప్రాంతంలో చత్తీస్గఢ్ లోని బీజాపూర్ మీదుగా మంచిర్యాల, భద్రాచలం, కొవ్వూరు మీదుగా కాళేశ్వరంలో త్రివేణి సంగమంలో స్నానాధి కార్యక్రమాలు ముగించుకుని కాలేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకుని ధర్మపురి పరిక్రమ యాత్ర బృందం వెళుతుండగా సోమవారం మంథనిలో స్వాగతం పలికారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో వారిని సవినయంగా ఆహ్వానించి ఘనంగా సత్కరించడం జరిగింది. ఇందులో భాగంగా అయోధ్య వారణాసి తదితర పీఠాధిపతులందరూ కూడా ఇక్కడ పాదం మోపడంజరిగింది. వాళ్లందరికీ కూడా పండ్లు అందించి ఆశీర్వచనం తీసుకోవడం జరిగింది. కార్యక్రమంలో పెద్ద ఎత్తున హిందూ బంధువులందరూ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు . విశ్వహిందూ పరిషత్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు కొత్త శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంథని ప్రకండ ఉపాధ్యక్షులు రావుల సతీష్, బోట్ల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి బత్తుల సత్యనారాయణ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గర్రెపల్లి వెంకటేశ్వర్లు, కెక్కెర్ల అనిల్, ప్రచారక్ తూర్పాటి రాము సత్సంగ ప్రముక్ రాజమౌళి గౌడ్, కొమురవెల్లి హరీష్, గుండా శ్రీనివాస్, బొడ్డు వెంకటేష్, నూక శ్రీనివాస్, మాచిడి శ్రీధర్, కజ్జం శ్యామ్, కొమురవెల్లి సత్యనారాయణ, బొడ్డు సంపత్, విశ్వహిందూ పరిషత్ సభ్యులు, మాతృశక్తి ప్రముఖ్ రావికంటి రేణుక హిందూ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**ఎన్నికల నిర్వహణపై అధికారులతో సమీక్ష**



**జగిత్యాల టౌన్, డిసెంబర్ 15,ప్రజాజ్యోతి:** మూడవ విడత జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు మూడవ ర్యాండమైజేషన్ విధానంలో ఎన్నికల సిబ్బంది కేటాయింపు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు.సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఈ ప్రక్రియ నిర్వహించారు.అనంతరం ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై లోకల్ బాడీస్ అడిషనల్ కలెక్టర్ బి. రాజ గౌడ్, ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ జి. రమేష్, జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల వారీగా రాండమైజేషన్లో పోలింగ్ సిబ్బందిని కేటాయించినట్లు పేర్కొన్నారు.ర్యాండమైజేషన్ లో పోలింగ్ అధికారులు 1306(పీవో–ప్రిసైడింగ్ ఆఫీసర్స్ ),ఇతర పోలింగ్ అధికారులు1706 (ఏపివో )లను మూడవ విడత కొరకు కేటాయించినట్లు తెలిపారు.నియమించిన ఎన్నికల సిబ్బంది ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పూర్తి నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే 6 మండలాల్లో బ్యాలెట్ బాక్సులు, పోస్టల్ బ్యాలెట్ల తరలింపు,ఎన్నికల సంబంధించిన ఏర్పాట్లను జిల్లా నోడల్ అధికారులు మదన్మోహన్,రేవంత్ వివరించారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**అంగరంగ వైభవంగా అయ్యప్ప భక్తి కీర్తనలు**



**ముత్తారం డిసెంబర్,15 (ప్రజాజ్యోతి):** ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలో సోమవారం రోజు రాత్రి గ్రామ మాజీ సర్పంచ్ ఇల్లందుల అశోక్ గౌడ్ స్వామి 18వ శబరి యాత్ర ముగించుకునే సందర్భంగా శ్రీ సాయికిరణ్ శర్మ గురు స్వామి దివ్య హస్తములచే నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి భక్తి కార్యక్రమాలతో ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడడం చాలా గొప్పగా ఉందన్నారు అయ్యప్ప స్వాములు మాల ధరించి కటిక తల్లిని లెక్కచేయకుండా ఆచరించే గొప్ప మాల ధారణ విశేషమైనదిగా తెలిపారు అయ్యప్ప ఆశీస్సులతో మండల ప్రజలు సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని ఆ దేవుని ప్రార్థించినట్లు వారు తెలిపారు. మహా పడిపూజ కార్యక్రమంలో సదానందం, రాజు, రవికుమార్ బృందంచే భజన కీర్తనలతో హోరెత్తించారు. స్వామియే శరణం అయ్యప్ప స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో ఓడేడ్ గ్రామం మార్మోగింది. ఈ మహపడిపూజ మహోత్సవానికి పెద్దఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి,ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్ గౌడ్, అయ్యప్ప స్వాములు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎన్ రెడ్డి సత్యనారాయణ బస్ వో జు శ్రీనివాస్, నరేడ్ల రమేష్, జంగ వెంకట్ రెడ్డి, నరేందర్, తో పాటు పెద్దసంఖ్యలో భక్తులు, గ్రామస్థులు షేరు స్వామి, ఎర్రవెల్లి పాపరావ్, ముస్కె సదానందం, దాసరి రవీందర్ దాసరి దామోదర్, పాటలతో అలరించిన అయ్యప్ప స్వామి సదానందం రాజు రవికుమార్ పాల్గొన్నారు.

# జమే మస్జీద్ కోశాధికారి అక్రమ్ ఉల్లహ ఖాన్ కు సన్మానం

**- సన్మానించిన ఏకే బిల్డర్స్ అధినేత అర్షత్ ఖాన్**

**కోరుట్ల డిసెంబర్ 15 ప్రజాజ్యోతి:** కోరుట్ల పట్టణంలోని ప్రతిష్ఠాత్మక జమే మస్జీద్‌కు కోశాధికారిగా అక్రమ్ ఉల్లహ ఖాన్ ఎన్నికైన సందర్భంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏకే బిల్డర్స్ అధినేత అర్షద్ ఖాన్, అక్రమ్ ఉల్లహ ఖాన్ ను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అర్షద్ ఖాన్ మాట్లాడుతూ, జమే మస్జీద్ అభివృద్ధికి, మస్జీద్ ఆర్థిక వ్యవహారాల నిర్వహణలో అక్రమ్ ఉల్లహ ఖాన్ కీలక పాత్ర పోషిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. సమాజ సేవా కార్యక్రమాలు, ధార్మిక కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడంలో ఆయన కృషి ఉంటుందని అన్నారు.జమే మస్జీద్ కోశాధికారి అక్రమ్ ఉల్లహ ఖాన్ మాట్లాడుతూ, తనపై ఉంచిన బాధ్యతను నిబద్ధతతో, నిజాయితీగా నిర్వర్తిస్తానని మస్జీద్ అభివృద్ధితో పాటు పేదలు, అవసరమైన వారికి సహాయ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. నాఎన్నికకు సహకరించిన జమే మస్జీద్ కమిటీ సభ్యులకు, పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.



# రేపే (17న) మూడవ విడత పోలింగ్ సమన్వయము తో నిర్వహించండి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి ) :** మొదటి, రెండవ విడత ఎన్నికలను ప్రశాంతం గా నిర్వహించినట్లే మూడవ విడత ఎన్నికల్లో వివిధ శాఖల అధికారులు సమన్వయముగా పని చేసి పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.



రేపే (ఈ నెల 17 వ తేదీన) మూడవ విడత ఎన్నికలు జరిగే దేవరోప్పుల, పాలకూర్తి, కొడకండ్ల మండలాల్లో చేయాలిసిన ఏర్పాట్ల పైన అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, జడ్పీ సీఈఓ, ఆర్డివో లు, డి ఆర్డీ వో, డి, ఎస్ డి ఓ, ఆర్టీఓ, మండల స్పెషల్ అధికారులు, డీల్పి ఓ, కలెక్టరేట్ ఏ ఓ, సూపరింటెండెంట్ లు, ఈడిఎం, తహసీల్దార్ లతో సోమవారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గూగుల్ మీటింగ్ ద్వారా రివ్యూ చేసి డిస్ట్రిబ్యూషన్ సెంటర్, పోలింగ్, కౌంటింగ్ మొదలగు అంశాల మీద దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో మెటీరియల్ పంపిణి సరిగ్గా జరగాలన్నారు. పోలింగ్ అధికారులకు నాణ్యమైన ఆహారం, తదితర సదుపాయాలు ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు ఉండాలన్నారు. కౌంటింగ్ వేగవంతం అయ్యేందుకు సరిపడా సిబ్బంది ని పెట్టుకోవాలన్నారు. పోలింగ్ రోజే ఉప సర్పంచ్ ఎన్నిక కూడా పూర్తి చేయాలన్నారు. పోలింగ్, కౌంటింగ్ కి సంబందించిన రిపోర్ట్ లన్ని నిర్దేశిత సమయంలో ఫార్మాట్ లకు తగ్గట్టు గా టి పోల్ లో సబ్మిట్ చేయాలన్నారు. నోడల్ అధికారులు, ఆర్డీఓ లు, తహసీల్దార్ లు, ఎంపీడీఓ లు, పోలీస్ అధికారులు, మండల స్పెషల్ అధికారులు, జోనల్ ఆఫీసర్ లు, ఆర్వోలు, పిఓలు, ఓపిఓ లు, మైక్రో అబ్సర్వర్ లు, వివిధ శాఖలకి చెందిన అధికారులు సమన్వయముగా పని చేసి మూడవ విడత ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా కృషి చేయాలన్నారు.

# మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నిశ్శబ్ద కాలం అమలు



**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి) :** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మూడవ విడత పోలింగ్ బుధవారం (ఈ నెల 17 వ తేదీన) పోలింగ్ ముగింపు సమయం మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిశ్శబ్ద కాలం అమలవుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలు, తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018 లోని సెక్షన్%-%214 నిబంధనలను అనుసరించి, జనగాం జిల్లాలో బుధవారం (ఈ నెల 17 న) పోలింగ్ జరగనున్న దేవరోప్పుల, పాలకూర్తి, కొడకండ్ల మండలాల్లో పోలింగ్ ముగింపు సమయానికి 44 గంటల ముందు నుండి నిశ్శబ్ద కాలం అమలులో ఉంటుందన్నారు. సోమవారం (15.12.2025) సాయంత్రం 5:00 గంటల నుండి బుధవారం (17.12.2025) మధ్యాహ్నం 1:00 గంటల వరకు ఈ కాలంలో సంబంధిత పోలింగ్ ప్రాంతాలలో కింది కార్యకలాపాలు పూర్తిగా నిషేధితమన్నారు. ఎటువంటి బహిరంగ సమావేశాలు, సభలు, ఊరేగింపులు నిర్వహించకూడదని, సినిమా, టెలివిజన్, సోషల్ మీడియా లేదా ఇతర మాధ్యమాల ద్వారా ఎన్నికల ప్రచారం చేయరాదని, సంగీత, నాటక, వినోద కార్యక్రమాల ద్వారా ఎన్నికల ప్రచారం చేయరాదని తెలిపారు. ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018 %-% సెక్షన్ 214(2) ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు సంబంధిత అధికారులు ఈ ఉత్తర్వులను కఠినంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# నూతన సర్పంచులను సన్మానించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**జగిత్యాల టౌన్, డిసెంబర్ 15,ప్రజాజ్యోతి:** జగిత్యాల పట్టణం లోని పొన్నాల గార్డెన్స్ లో జగిత్యాల నియోజకవర్గం ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ బలపరిచిన 70 మంది సర్పంచులు, ఉప సర్పంచ్ లు వార్డు సభ్యులు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందగా 65 మంది గ్రామ పంచాయతీ సర్పంచ్ ,ఉప సర్పంచ్ పాలకవర్గ సభ్యులను శాలువాతో సత్కరించి అభినందించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ నన్ను నమ్మి అభివృద్ధి నీ కాంక్షించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం రేషన్ కార్డులు ఉచిత కరెంట్ ఉచిత బస్సు ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది.తెలంగాణ రాష్ట్రంలో పండగలా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలతో ఇందిరమ్మ రాజ్యం నడుస్తుంది.ప్రతి పక్షాలు అసత్య ఆరోపణలు చేసిన జగిత్యాల ప్రజలు అభివృద్ధి వైపు నిలిచారు కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులను భారీ మెజారిటీలతో గెలిపించారు.నా పై నమ్మకం తో నేను బలపరిచిన 70 మంది సర్పంచులు వారి పాలకవర్గ సభ్యులు నాతో కలిసి నడవడానికి ముందుకు వచ్చారు వారికి నా శు భాకాంక్షలు.తెలంగాణ రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధి కి ప్రభుత్వం కృషి చేస్తుంది.కాంగ్రెస్ ప్రభుత్వ మద్దతుతో గ్రామాల అభివృద్ధి కోసం ప్రజలు ఆలోచన చేస్తున్నారని అందులో భాగంగానే కాంగ్రెస్ మద్దతుదారుల గెలుపే సాక్ష్యం అని అన్నారు.గిరిజన గ్రామాలు తండా లకు నిధుల కోసం జిల్లా మంత్రిని కోరడం జరిగింది తెలంగాణ రాష్ట్ర సాధనలో గొప్ప పాత్ర పోషించిన మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఎమ్మెల్యే. ముఖ్య మంత్రి ,జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సహకారం తో జగిత్యాల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య, కె డి సి సి జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు, తాజా మాజీ మున్సిపల్ ఛైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం ,మోర హనుమండ్లు, పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి,మండల నాయకులు రవీందర్ రా వు , కో ల శ్రీ ని వా స్ , బా ల ము ు కు ు ం ద ం , న క్క ల రవీందర్‌రెడ్డి,మహిపాల్‌రెడ్డి,సురేందర్‌రావు,రౌతుగంగాధర్,గోడి
ెలగంగాధర్,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నేడే పవిత్ర ధనుర్మాసారంభం

**భక్తులతో కిటకిటలాడనున్న శ్రీ వైష్ణవాలయాలు**

**వైష్ణవాలయాలలో సుప్రభాతానికి బదులుగా తిరుప్పావై పఠనం**

**గోవింద నామస్మరణతో మారుమోగనున్న ఆలయవీదులు**

కోరుట్ల పట్టణంలో అతి ప్రాచీన ఆలయాలుగా పేరుగాంచిన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం అలాగే శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం చెప్పుకోదగ్గవి అంతేకాకుండా స్థానిక ఆదర్శనగర్ కాలనీలో శ్రీ లక్ష్మీ నారాయణ సమేత అష్టలక్ష్మి దేవాలయం కూడా వైష్ణవ ఆలయంగా ప్రసిద్ధి చెందుతుంది ఈ ఈ ఆలయాలలో ధనుర్మాసం వచ్చిందంటే ఆలయ వీధులన్నీ భక్తులతో కిటకిటలాడుతూ గోవింద నామస్మరణతో మారుమ్రోగుతుంది.పట్టణంలోని వైష్ణవాలయాలలో ఈ ధనుర్మాసంలో భక్తులు ధనుర్మాస దీక్షను తీసుకొని గోవింద నామస్మరణ చేసుకుంటూ ఆలయంలో తిరుప్పావై దివ్య ప్రబంధాన్ని పారాయణం చేస్తారు ఈ నెల రోజులు భక్తులతో ఆలయాలు అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుంటారు ఈ ధనుర్మాసం ఈరోజు సూర్య భగవానుడు ధనురురాశిలో ప్రవేశించిన సమయం నుండి ప్రారంభమై మకర రాశిలోకి ప్రవేశించే వరకు ధనుర్మాసంగా ఉత్సవాలు నిర్వహిస్తూ ఉంటారు ఈ సందర్భంగా స్థానిక శ్రీ గోదా రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయ ప్రధాన అర్చకులైన శ్రీమాన్ సేనాపతి ప్రవీణ్ కుమార్ ఆచార్యులు ప్రజాజ్యోతి పత్రికతో తిరుప్పావై గూర్చి వివరిస్తూ తిరుప్పావై ఒక అద్భుత వేదాంత గ్రంథమనీ భగవంతుని సులభంగా అందించగలిగే సాధనా మార్గం అని తెలిపారు. వైష్ణవ సంప్రదాయంలో “తిరు” అంటే “శ్రీ” అని, “పావై “అంటే పాటలు లేక వ్రతం అని అర్థం అని సూచించారు. కలియుగంలో గోదాదేవి మానవ కన్యగా జన్మించి గోదాదేవిగా ప్రఖ్యాతమైన ఆండాళ్ భగవంతుడినే తన భర్తగా భావించి, ఆయన్ను చేపట్టడానికి సంకల్పించిన వ్రతమే తిరుప్పావై వ్రతమని వివరించారు. తిరుప్పావై లో పాశురాలు ఉంటాయని పాశురం అంటే ఛందోబద్ధంగా ఉన్న పాటలనీ అన్నారు. ఆండాళ్ అపురూప భక్తి పారవశ్యాన్నే శ్రీకృష్ణ దేవరాయలు ఆముక్తమాల్యద అనే గ్రంథంగా అందించారని ప్రవీణ్ కుమార్ తెలిపారు.తిరుప్పావై వ్రతానికి కొన్ని విధివిధానాలు ఉన్నాయనీ వేకువజామునే నిద్ర లేచి స్నానం చేయాలని. ప్రతిరోజూ క్రమం తప్పకుండా స్వామి కీర్తనలను, తిరుప్పావై పాశురాలను ఆలపించాలని ఉద్ఘాటించారు. పేదలకు దానాలు, పండితులకు సన్మానాలు చేయాలని తెలిపారు. .శ్రీ కృష్ణ స్వామికి, ఆండాళ్ కు ఇష్టమైన పుష్ప కైంకర్యం చేయాలని ఆయన తెలిపారు. ప్రతిరోజూ స్వామివారికి పొంగలి నివేదించాలని సూచించారు. సృష్టిలో భగవంతుడొక్కడే పురుషుడు, మానవులందరూ స్త్రీలు అనే ఉద్దేశంతోనే విష్ణుమూర్తిని శ్రీవారు అని సంబోధిస్తుంటారని ఆచార్యులు తెలిపారు. అటువంటి విష్ణుమూర్తిని భర్తగా పొందాలనే తలపుతో గోదాదేవి ధనుర్మాసంలో చేసిన ఈ వ్రతాన్ని నేటికీ మనం ఆచరిస్తున్నామని సూచించారు. ధనుర్మాసం మొదటిరోజున ఈ వ్రతాన్ని ఆరంభించి, భోగిరోజున ఆండాళ్, శ్రీరంగనాథుల ( శ్రీ కృష్ణ ) కళ్యాణం జరిపించడంతో ఈ వ్రతం ముగుస్తుందని అన్నారు. శ్రీవైష్ణవ సంప్రదాయం ప్రకారం భక్తిసాగరంలో మునిగితేలినవారిని ఆళ్వారులు అంటారనీ పన్నెండుమంది ఆళ్వారుల్లో విష్ణుచిత్తుడు మొదటివాడనీ ఆయన గోదాదేవికి భక్తిసంపదలను వారసత్వంగా ఇచ్చారని తెలుపుతూ నిజానికి భూదేవియే గోదాదేవి ( ఆండాళ్ )అని ఆయన తెలియచేశారు. జనకమహారాజు భూమిని దున్నే సమయంలో సీతామాత దొరికిందనీ అలాగే శ్రీరంగనాథునికి పుష్ప కైంకర్యం కోసం విష్ణుచిత్తులవారు తులసితోట సాగుచేస్తుండగా ఆండాళ్ దొరికిందని ఆయన వివరించారు. భగవంతుని తప్ప ఇతరులను సేవించడానికి వినియోగం కాని తులసివనంలో ఆండాళ్ దొరకదాన్ని గమనిస్తే సీతాదేవి ఆండాళ్ భూదేవి అంశయే అన్న సంగతి అర్థమౌతుందని తెలిపారు. ఆండాళ్ అసలు పేరు కోదై. కోదై అంటే మాలిక అని తెలుపుతూ ఆ పేరే క్రమంగా గోదాగా మారిందని అన్నారు. ఆ గోదాదేవి రచించిన 30 పాశురాలలో ఏయే అంశాలు ఉన్నాయో తెలుసుకోవాలనే ఆసక్తి అందరికీ ఉంటుందనీ , 30 పాశు రాలలోని అంశాలు స్థూలంగా మంచిని ప్రబోధిస్తాయనీ. మంచి అలవాట్లతో జీవించమని, తోటివారికి సాయపడమని, భగవంతుని తప్పనిసరిగా ఆరాధించమని ఈ ప్రబోధాలు సూచిస్తాయని వివరణ ఇచ్చారు.ప్రతి పాశురంలోనూ ఇలాంటి సదాచరణే ఉంటుందని ప్రవీణ్ కుమార్ ఆచార్య తెలియచేశారు.